దిశ సమావేశంలో కలెక్టర్ కోయ శ్రీహర్ష, ఎంపీ గడ్డం వంశీకృష్ణ, అధికారులు

కేంద్ర పథకాలను పకడ్బందీగా అమలు చేయాలి

- ఎన్‌హెచ్‌ఎం నిధులను సమర్థవంతంగా వినియోగించాలి
- విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందేలా చూడాలి
- దిశ సమావేశంలో పెద్దపల్లి ఎంపీ గడ్డ వంశీకృష్ణ

పెద్దపల్లి, నవంబర్ 14(నమస్తే తెలంగాణ): జిల్లా ప్రజలకు కేంద్ర ప్రభుత్వం ద్వారా అందే పథకాలతో ప్రయోజనం కలిగేలా అధికారులు చర్యలు తీసుకోవాలని పెద్దపల్లి ఎంపీ గడ్డ వంశీకృష్ణ అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని సమీకృత కలెక్టరేట్‌లో ఎంపీ గడ్డం వంశీకృష్ణ అధ్యక్షతన జిల్లా అభివృద్ధి సమన్వయ, పర్యవేక్షణ కమిటీ(దిశ) సమావేశం నిర్వహించారు. కలెక్టర్ కోయ శ్రీహర్ష, అదనపు కలెక్టర్లు జే. అరుణశ్రీ, డీ వేణులతో కలిసి ఎంపీ హాజరయ్యారు. దిశ సమావేశంలో ప్రస్తుతం ప్రభుత్వ శాఖల పరిధిలో అమలు చేస్తున్న కేంద్ర ప్రభుత్వ కార్యక్రమాలు, రాబోయే మూడు నెలల కాలంలో నిర్దేశించుకున్న లక్ష్యాలు, తదితర అంశాలపై ఆయా శాఖల జిల్లా అధికారులు నివేదికలతో వివరించారు. నేషనల్ హెల్త్ మిషన్ కింద వివిధ కార్యక్రమాలకు వచ్చిన నిధులు, వాటి వినియోగం వివరాలను ఎంపీ తెలుసుకున్నారు. రోగులకు మరింత సమర్థవంతమైన వైద్య సేవలు అందించేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన మధ్యాహ్న భోజనం అందించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. రెగ్యులర్‌గా పాఠశాలలను తనిఖీ చేయాలని జిల్లా విద్యాశాఖ అధికారికి సూచించారు. ప్రతి మూడు నెలలకోసారి దిశ సమావేశం నిర్వహిస్తామని, అభివృద్ధి పనులను ఎప్పటికప్పుడు సమీక్ష చేస్తూ పెద్దపల్లి ప్రాంతానికి న్యాయం జరిగేలా చూస్తామని తెలిపారు. కార్యక్రమంలో రామగుండం నగర మేయర్ డాక్టర్ బంగి అనిల్‌కుమార్, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

అధికారిక సమావేశంలో ఆసీనులైన ఎంపీ అనుచరులు

కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో అధికారిక కార్యక్రమాలు అభాసుపాలవుతున్నాయి. అధికారులు, ప్రజా ప్రతినిధులు మాత్రమే ఉండాల్సిన సమావేశాల్లో ఎలాంటి పదవులూ లేని కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ముఖ్య నాయకుల అనుచరులు ఆసీనులవుతున్నారు. పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ అధ్యక్షతన పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ సమీకృత కార్యాలయ సమావేశ మందిరంలో జరిగిన పెద్దపల్లి జిల్లా అభివృద్ధి సమన్వయ పర్యవేక్షణ కమిటీ (దిశ) సమావేశంలో జిల్లా అధికారు లతోపాటు అధికారులకు కేటాయించిన కుర్చీల్లో ఎంపీ వంశీకృష్ణ అనుచరులు పది మంది వరకు ఆసీనులయ్యారు. దీంతో అసులు ఇది అధికారిక సమావేశమా? లేక కాంగ్రెస్ పార్టీ సమావేశమా? అన్నట్లుగా సాగింది. అధికారిక సమావేశంలో తమకు కేటాయించిన సీట్లలో కాంగ్రెస్ కార్యకర్తలు కూర్చోవడంతో అధికారులు కొంత ఇబ్బంది పడ్డారు.

పుడా ఏర్పాటుకు సహకరించాలని వినతి

పెద్దపల్లి, నవంబర్14: పెద్దపల్లి అర్బన్ డెలవప్‌మెంట్ అథారిటీ ఏర్పాటుకు సహకరించాలని పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణను పుడా సాధన సమితి సభ్యులు కోరారు. ఈ మేరకు గురువారం పెద్దపల్లి కలెక్టరేట్‌లో ఎంపీకి వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో నాయకులు బొంకూరి సురేందర్, కావేటి రాజగోపాల్, తూముల శ్రీనివాస్, ఎండీ జాహెద్ హుస్సేన్, బొడ్డపల్లి రామ్మూర్తి, కల్లెపల్లి రవి, అలువాల రాజేందర్, తాళ్లపల్లి అంజయ్య, కల్లెపల్లి సతీశ్ పాల్గొన్నారు.

అధికారిక సమావేశంలో ఆసీనులైన ఎంపీ వంశీ అనుచరులు

ప్రతి ఒక్కరూ ఆరోగ్య సూత్రాలు పాటించాలి

రాల్యీని ప్రారంభిస్తున్న డీఎంహెచ్‌ఓ డాక్టర్ అన్నప్రసన్న

పెద్దపల్లి టౌన్, నవంబర్14: ప్రతి ఒక్కరూ క్రమం తప్పకుండా వ్యాయామం చేయడంతో పాటు మితాహారం తీసుకోవడం ద్వారా మధుమేహాన్ని అరికట్టవచ్చని డీఎంహెచ్‌వో డాక్టర్ అన్నప్రసన్న తెలిపారు. గురువారం జిల్లా కేంద్రంలోని ఐటీఐ మైదానంలో వాక్ ఫర్ డయాబెటిస్ ర్యాలీని డీఎంహెచ్‌వో ప్రారంభించారు. వ్యాధులు దరి చేరకుండా ఉండాలంటే ఆరోగ్య సూత్రాలు పాటించాలన్నారు. లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ 320 జీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రంలో ఎస్పీడీజీ మోర భద్రేశం, పీడీజీలు డాక్టర్ టీవీ రావు, డాక్టర్ విజయ, రీజియన్ పర్సన్ వేల్పూరి సంపత్‌రావు, సెక్రటరీ వంశీరాజు, పీఆర్సీ జైపాల్‌రెడ్డి, పీజీడ్సీలు, పాల్గొన్నారు.

'ఖని'లో 2కే రన్

కోల్‌సిటీ, నవంబర్ 14 : ప్రపంచ మధుమేహ దినోత్సవం సందర్భంగా రామగుండం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో గోదావరిఖనిలో గురువారం 2కే రన్ నిర్వహించారు. మేయర్ డాక్టర్ బంగి అనిల్ కుమార్, ఏసీపీ ఎం రమేశ్ జెండా ఊపి ప్రారంభించారు. అంతకుముందు షుగర్ నిర్ధారణ పరీక్షలు చేసి ఉచితంగా అల్పాహారం వితరణ చేశారు. క్లబ్ అధ్యక్షుడు పీ.మల్లికార్జున్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో సీఐ ఇంద్రసేనా రెడ్డి, ఐఎంఏ అధ్యక్షుడు డాక్టర్ క్యాస శ్రీనివాస్, ట్రెజరర్ గోవర్ధన్, జోన్ చైర్మన్ రాజేందర్, లయన్స్ సభ్యులు పాల్గొన్నారు.

కార్మికుల ఆందోళన

పాలకుర్తి, నవంబర్14: బసంత్‌నగర్ కేశోరాం సిమెంట్ కర్మాగారంలో దీపావళి బోనస్ ఇవ్వకపోవడంపై కాంట్రాక్ట్ కార్మికుల యూనియన్ అధ్యక్షుడు కౌశికహరి ఆధ్వర్యంలో కార్మికులు గేట్ ఎదుట గురువారం ఆందోళన చేశారు. దీపావళి బోనస్‌ను ఆలస్యం చేయడంపై కౌశికహరి ఆగ్రహం వ్యక్తంచేశారు. ప్లాంట్ హెడ్ శ్రీనివాస్‌రెడ్డి కౌశికహరితో చర్చించారు. హైదరాబాద్‌లో ఉన్నతాధికారులతో రెండురోజుల్లో సమావేశం ఉందని, బోనస్ గురించి నిర్ణయం తీసుకుంటామని సమయం ఇవ్వాలని కోరాడు. దీంతో శాంతించిన కార్మికులు విధులకు హాజరయ్యారు.

NOTICE
IN THE COURT OF THE HON'BLE SENIOR CIVIL JUDGE COURT AT : HUZURABAD
E.P. No. 10 of 2023
In
O. S. No. 48 of 1996
Between:
Kankanala Rami Reddy & another
...Petitioners/D.Hrs.
And
V. Kotilingam (died) per LRs V. Laxmi & others
...Respondents/J.Drs.
To,
R-4: Velagandula Sampath, S/o. late Kotilingam, aged 30 years, Occ: Business,
R-7: Velagandula Basavalingam, S/o. late Kotilingam, aged 21 years, Occ: Business, both are R/o. H.No. 11-33, Indira Marg locality of Huzurabad town Karimnagar District.
WHEREAS the above named petitioners/D.Hrs. have made application to court for execution of Decree in suit No. 48/1996, against you, the notice sent to you through court and registered post are returned as un-served.
Take notice that the above E.P. is stand posted on 03-12-2024 at 10:30 a.m., for your appearance and Counter, if any. You are hereby directed to appear in person or through pleader, on the afore mentioned court, without fail. In case of making your default the E.P. will be heard and determined in your absence.
// By order of the Court //
Sd/- B. PRAKASH REDDY,
Counsel for the Petitioners/D.Hrs.
Karimnagar. Cell: 95027 17373.

పిల్లలను బడిలో చేర్పించాలి

మంథని : విద్యార్థులను అభినందిస్తున్న తహసీల్దార్ రాజయ్య

పెద్దపల్లి కమాన్ : మాట్లాడుతున్న న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కే స్వప్నరాణి

పెద్దపల్లి కమాన్, నవంబర్ 14 : పిల్లలను బడిలో చేర్పించి, బాల కార్మికులు లేని సమాజ నిర్మాణానికి కృషి చేయాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కే స్వప్నరాణి పిలుపునిచ్చారు. బాలల దినోత్సవం సందర్భంగా పెద్దపల్లి జడ్పీ బాలుర ఉన్నత పాఠశాలలో బాలల హక్కులపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. 14 ఏళ్ల లోపు పిల్లలను ఎవరైనా పనుల్లో పెట్టుకుంటే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సమావేశంలో ఏజీపీ డీవీఎస్ మూర్తి, లీగల్ ఎయిడ్ కౌన్సిల్ సభ్యులు పంగ శంకర్, కోరండ్ల సంకీర్తన, ఇన్‌చార్జి హెచ్ఎం సురేంద్రప్రసాద్, న్యాయవాదులు, విద్యార్థులు పాల్గొన్నారు. పెద్దపల్లి ట్రినిటీ ప్రైమరీ, హైస్కూల్‌లో బాలల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ డాక్టర్ మమతారెడ్డి, ప్రిన్సిపాల్ కుమార్ పాల్గొన్నారు. గాయత్రి విద్యానికేతన్‌లో చిన్నారులు జాతీయ నాయకుల వేషధారణలతో ఆకట్టుకున్నారు. ఇక్కడ చైర్మన్ అల్లెంకి శ్రీనివాస్, ప్రిన్సిపాల్ విజయ్, రజియొద్దీన్, స్రవంతి, విద్యార్థులు పాల్గొన్నారు.

సుల్తానాబాద్, నవంబర్ 14 : వేదిక ఏదైనా అల్ఫోర్స్ విద్యార్థులు ముందు వరుసలో ఉంటారనీ అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత నరేందర్‌రెడ్డి అన్నారు. జాతీయ బాలల దినోత్సవం సందర్భంగా సుల్తానాబాద్‌లోని అల్ఫోర్స్ పాఠశాలలో గురువారం విద్యార్థులకు అటపాటలతో పాటు సాంస్కృతిక, స్వయం పరిపాలన దినోత్సవం నిర్వహించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ధర్మారం,నవంబర్11: మండలంలోని పలు ప్రభుత్వ పాఠశాలల్లో గురువారం బాలల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర మహిళా కమిషన్ సభ్యురాలు కకారి రేవతి రావు హాజరయ్యారు. కొత్తూరులో గ్రామానికి చెందిన ఎన్ఆర్ఐ కొలుముల దామోదర్ యాదవ్ ఫౌండేషన్ తరపున విద్యార్థులకు ఆట వస్తువులు, బహుమతులు పంపిణీ చేశారు. సీడీపీవో కవిత, ఎంఈవో ఛాయాదేవి, హెచ్ఎంలు విజయలక్ష్మి, మల్లారెడ్డి, నూతి మల్లయ్య, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ బ్లాండీనా పాల్గొన్నారు.

రామగిరి, నవంబర్ 14: కల్వచర్లలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్, సెంటినరీకాలనీలోని హిల్ పోర్ట్ హైస్కూల్, బేగంపేటలోని సాయి ప్రగతి, విద్యానికేతన్ పాఠశాలల్లో బాలల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. చిన్నారులు ఫ్యాన్సీ డ్రెస్ పోటీలతో ఆకట్టుకున్నారు. విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో కరస్పాండెంట్ చందుపట్ల తిరుపతి రెడ్డి, హెచ్ఎం బర్ల శ్రీనివాస్, డైరెక్టర్లు శ్రీధర్ బాబు, అనిల్ కుమార్, రంజిత్ రెడ్డి పాల్గొన్నారు.

సుల్తానాబాద్ : డ్యాన్స్ చేస్తున్న అల్ఫోర్స్ విద్యార్థులు

ఓదెల, నవంబర్ 14: తొలి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా మండలంలోని పాఠశాలలల్లో బాలల దినోత్సవం నిర్వహించారు. పలు పాఠశాలల్లో స్వయం పరిపాలన దినోత్సవం, వ్యాస రచన పోటీలు నిర్వహించారు. నెహ్రూ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో హెచ్ఎం పద్మ, ఏఎంసీ మాజీ చైర్మన్ ఇప్పనపల్లి వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

జూలపల్లి, నవంబర్ 14 : మండలంలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో బాలల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. నెహ్రూ చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. పాఠశాలల్లో విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు అలరించాయి. ఇక్కడ ఎంఈవో సరస్వతి, హెచ్ఎంలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మంథని, నవంబర్ 14: విద్యార్థులంతా ఉన్నత ఆశయాలతో ముందుకెళ్లి భవిష్యత్తులో మంచి పేరు ప్రఖ్యాతలు సాధించాలన్నారు. ఆనంతరం గత సంవత్సరం 10 వ తరగతి ఫలితాల్లో 10 జీపీఎస్ సాధించిన నలుగురు విద్యార్థులకు రూ. 10వేల చొప్పున ప్రోత్సాహక బహుమతులు అందించారు. ఉత్తమ ఫలితాలు వచ్చేలా శ్రమించిన ఉపాధ్యాయులకు రూ. 40000వేల చొప్పున ప్రొత్సాహాకాలు అందించారు. కార్యక్రమంలో స్టేట్ రిసోర్స్ పర్సన్ భరత్‌రెడ్డి, పాఠశాల డైరెక్టర్లు రవి కిరణ్‌రెడ్డి, శ్రావణ్‌రెడ్డి, స్రవంతి, పావని, పోషకులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కమాన్‌పూర్, నవంబర్ 14: మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో గురువారం నిర్వహించిన బాలల దినోత్సవానికి జిల్లా విద్యాధికారి మాధవి హాజరై మాట్లాడారు. విద్యార్థుల నృత్యాలు అలరించాయి. హెచ్ఎం విజయ్‌కుమార్, షేక్ అధ్యక్షతన జరిగిన తహసీల్దార్ వాసంతి, ఎంపీడీవో లలిత, పాఠశాల చైర్మన్ శ్యామల పాల్గొన్నారు. మండల కేంద్రంలో గల ఆపిల్ కిడ్స్ పాఠశాలలో విద్యార్థులు వివిధ వేషధారణలతో అలరించారు. గత సంవత్సరం ఫుడ్ ఫెస్టివల్ కార్యక్రమంలో వచ్చిన రూ.3వేలకు మరో రూ.2వేలు కలిపి కమాన్‌పూర్‌కు చెందిన సుమన్ తల్లికి పీఏసీఎస్ చైర్మన్ ఇనగంటి భాస్కర రావు, నాయకులు కిషన్ రెడ్డి, డాక్టర్ స్వాతి, జబ్బార్ ఖాన్, కరస్పాండెంట్ వెంకటరెడ్డి, విద్యార్థులు, ఉపాధ్యాయులు రూ.5వేలు అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయురాలు ప్రిన్సిపాల్ రాజమణి, భూలక్ష్మీ, గౌతమి, పౌజియా, చామంతి పాల్గొన్నారు.

ముత్తారం, నవంబర్ 14: మండలంలోని పలు గ్రామాల్లోని ప్రభుత్వ, ప్రవేట్ పాఠశాలల్లో బాలల దినోత్సవం వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. నెహ్రూ చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. పాఠశాలల్లో విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు అలరించాయి. ఇక్కడ ఎంఈవో సరస్వతి, హెచ్ఎంలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఫర్టిలైజర్‌సిటీ, నవంబర్ 14: వీర్లపల్లిలోని వృద్ధాశ్రమంలో బాలల దినోత్సవం ఘనంగా జరిగింది. వాసవ్య విద్యాలయం విద్యార్థులు వృద్ధులతో కలిసి కాసేపు గడిపారు. గోదావరిఖని ఏసీపీ ఎం రమేశ్ కుటుంబం, తల్లిదండ్రులు, నానమ్మల ప్రేమానురాగాలపై అవగాహన కల్పించారు. నారాయణ పాఠశాలలో జరిగిన వేడుకల్లో చిన్నారుల ఆటపాటలు అలరింప చేశాయి. ఇక్కడ ప్రిన్సిపాల్ రజిని, వైఎస్ ప్రిన్సిపాల్ సౌభాగ్య, రమాదేవి, గర్రెపల్లి ఆంజనేయులు, ఇమ్రాన్, నాగరాజు, ఉన్నారు.

పాలకుర్తి, నవంబర్14: జీడీనగర్ యూనివర్సల్ పాఠశాలలో విద్యార్థులు జాతీయ నాయకుల వేషధారణలతో ఆకట్టుకున్నారు. కరస్పాండెంట్ ఇస్మాయిల్, హెచ్ఎం సయ్యద్ అష్జల్ పాల్గొన్నారు.

యైటింక్లయిన్‌కాలనీ, నవంబర్ 14 : పట్టణంలోని పాఠశాలల్లో మాజీ ప్రధాని నెహ్రూ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. కార్యక్రమంలో మారెల్లి రాజిరెడ్డి, సాగంటి శంకర్, రాజేశం పాల్గొన్నారు.

సహకార వారోత్సవాలను విజయవంతం చేయాలి

పోస్టర్లు విడుదల చేస్తున్న కలెక్టర్ కోయ శ్రీహర్ష, అధికారులు

పెద్దపల్లి, నవంబర్ 14: అఖిల భారత సహకార వారోత్సవాల సందర్భంగా సహకార వారోత్సవాల పోస్టర్‌ను కలెక్టర్ కోయ శ్రీహర్ష గురువారం విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. వారోత్స వాల సందర్భంగా చేపట్టనున్న కార్యక్రమాలను వెల్లడించారు. కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ దాసరి వేణు, పౌర సరఫరాల సంస్థ మేనేజర్ శ్రీకాంత్, డీసీవో శ్రీమాల, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

జూలపల్లి, నవంబర్ 14: జూలపల్లి పీఏసీఎస్ కార్యాలయంలో సహకార జెండా ఎగురవేసి, స్వీట్లు పంచిపెట్టారు. ఇక్కడ విండో చైర్మన్ కొంజర్ల వెంకటయ్య, ఏఎంసీ మాజీ చైర్మన్ పాటకుల అనిల్, సీఈవో గీస సురేశ్, డైరెక్టర్లు గడ్డం నర్సింహారెడ్డి, ఉయ్యాల వెంకటేశ్, రైతులు పాల్గొన్నారు.

కమాన్‌పూర్‌లో సహకార వారోత్సవాలు

కమాన్‌పూర్, నవంబర్ 14: కమాన్‌పూర్ పీఏసీఎస్‌లో సింగిల్ విండో చైర్మన్ ఇనగంటి భాస్కరరావు సహకార జెండా ఎగురవేశారు. కార్యక్రమంలో కార్యదర్శి తిమ్మరాజు సంతోష్, సింగిల్‌విండో వైస్ చైర్మన్ తిరుపతి, రాజు, రవి పాల్గొన్నారు.

గోదావరిఖని, నవంబర్ 14: ఆర్జీ-1 పరిధిలో ఈ నెల 14 నుంచి 20వ వరకు తలపెట్టిన బొగ్గు నాణ్యతా వారోత్సవాలు స్థానిక జీఎం కార్యాలయంలో గురువారం ప్రారంభమయ్యాయి. ఆర్జీ-1 జీఎం లలిత్ కుమార్ బొగ్గు నాణ్యత జెండాను ఆవిష్కరించి, ఉద్యోగులతో ప్రతిజ్ఞ చేయించారు. ఇక్కడ ఏఐటీయూసీ బ్రాంచి సెక్రటరీ ఆరెల్లి పోశం, ఎస్ఓటు జీఎం గోపాల్‌సింగ్, ఏరియా ఇంజినీర్ డీవీ రావు, ఏజెంట్ చిలుక శ్రీనివాస్, డీజీఎం క్వాలిటీ సాయిప్రసాద్, ఎన్విరాన్మెంట్ అధికారి ఆంజనేయప్రసాద్, అధికారులు ఆంజనేయులు, రవీందర్‌రెడ్డి, హన్మంతరావు, ఉద్యోగులు ఉన్నారు.

నియామకం

జ్యోతినగర్, నవంబర్ 14: హ్యూమన్ రైట్స్ కౌన్సిలింగ్ ఫర్ ఇండియా(హెచ్ఆర్‌సీఐ) జిల్లా ఉమెన్ పోర్ట్ వెల్ఫేర్ సెక్రటరీగా ఎన్టీపీసీ అన్నపూర్ణకాలనీకి చెందిన జగటి శాంతమ్మ నియమితులయ్యారు. ఈ మేరకు గురువారం జిల్లా అధ్యక్షుడు కొండల రాజేందర్ నియామక ఉత్తర్వులు జారీ చేశారు.

సింగరేణిలో రాజకీయ జోక్యం తగదు

గోదావరిఖని, నవంబర్ 14: సింగరేణిలో కాంగ్రెస్ ప్రభుత్వానికి రాజకీయ జోక్యం తగదని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ అధ్యక్షుడు వాసిరెడ్డి సీతారామయ్య అన్నారు. సింగరేణి సివిల్ విభాగం కార్మికులు ఏఐటీయూసీలో చేరారు. గురువారం భాస్కర్‌రావు భవన్‌లో జరిగిన సమావేశంలో యూనియన్ లో చేరిన వారికి కండువాలు కప్పి ఆహ్వానించారు. సింగరేణికి బకాయి పడిన రూ.33వేల కోట్లను చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇక్కడ ఏఐటీయూసీ ఉప ప్రధానకార్యదర్శి మడ్డి ఎల్లాగౌడ్,మెస్కె సమ్మయ్య, బాజీసైదాలు, నర్సింగరావు, ఆకునూరి శంకరయ్య, బిట్టి వెంకటేశ్వర్లు, అటికేటి రాజు, లక్ష్మీనారాయణ, దేవయ్య, శ్రీనివాస్, లింగయ్య ఉన్నారు.

ఆర్జీ-1లో కార్పొరేట్ టార్గెట్ సమీక్ష

గోదావరిఖని, నవంబర్ 14: సింగరేణి ఆర్జీ-1 జీఎం కార్యాలయంలో గురువారం ఆర్జీ-1లో కార్పొరేట్ టార్గెట్ కమిటీ సమీక్ష సమావేశం జరిగింది. సింగరేణి కార్పొరేట్ ప్లానింగ్ అండ్ ప్రాజెక్టు విభాగం జీఎం మనోహర్, ఓసీపీల విభాగం జీఎం డీవీఎస్ సూర్యనారాయణ రాజు, ప్లానింగ్ అండ్ ప్రాజెక్టు విభాగం జీఎం సాయిబాబా, ఐఈ విభాగం ఏజీఎం సీహెచ్ వెంకయ్య, ఆర్జీ-1 జీఎం లలిత్‌కుమార్, ఇతర కమిటీ సభ్యులతో జరిగిన సమావేశంలో 2025-26 ఆర్థిక సంవత్సరానికి నిర్దేశించిన లక్ష్యం, ప్రణాళికలు, బొగ్గు ఉత్పత్తి, రవాణా తదితర అంశాలపై చర్చించారు. ఇక్కడ ఏరియా ఇంజినీర్ డీవీ రావు, ఏఈఎం ఐఈడీ ఆంజనేయులు, ఏజెంట్స్ చిలుక నివాస్, రమేశ్, ప్రాజెక్టు ఆఫీసర్ చంద్రశేఖర్, ఎస్ఓటు జీఎం గోపాల్‌సింగ్, ఆయా విభాగాల అధికారులు, సభ్యులు ఉన్నారు.

నేడు డయల్ యువర్ డీఎం

ఫర్టిలైజర్‌సిటీ, నవంబర్ 14: ప్రయాణికులకు మరింత మెరుగైన సేవలందించేందుకు శుక్రవారం ఉదయం 11నుంచి మధ్యాహ్నం 12 వరకు గోదావరిఖని ఆర్టీసీ డిపో మేనేజర్ నాగభూషణం డయల్ యువర్ డీఎం కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. ప్రయాణికులు తమ సమస్యలపై సలహాలు, సూచనల కోసం 99592 25922కు కాల్‌చేసి సమస్యలువిన్నవించాలని కోరారు.

పార్టీ బలోపేతానికి కృషి చేయాలి

సుల్తానాబాద్‌రూరల్,నవంబర్14: బీఆర్ఎస్ బలోపేతానికి ప్రతీ కార్యకర్త కృషి చేయాలని మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి పిలుపునిచ్చారు. రేగడిమద్దికుంట, అల్లీపూర్‌లో దాసరి మనోహర్‌రెడ్డి గురువారం పర్యటించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు చేసిన అభివృద్ధిని ప్రజలకు వివరించాలన్నారు. ఆయన వెంట సుద్దాల సింగిల్ విండో చైర్మన్ గడ్డం మహిపాల్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు గట్టు శ్రీనివాస్, కాంపెల్లి రాజు, నల్లగొండ రమేశ్, పొన్నం వెంకటేశ్, సదయ్య, చందు, అంజయ్య, శ్రీనివాస్, నర్సయ్య, దాడి నాగరాజు ఉన్నారు.

ఘనంగా వైకుంఠ చతుర్దశి

మంథని, నవంబర్ 14: కార్తీక మాసంలోని వైకుంఠ చతుర్థశిని పట్టణంలోని భక్తులు ఘనంగా నిర్వహించారు. ఉదయాన్నే గోదావరి తీరంలో మహిళలు, భక్తులు పుణ్యస్నానాలు ఆచరించారు. ఉసిరి చెట్ల కింద దీపాలు వెలగించారు. పట్టణంలోని పలు దేవాలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. స్థానిక శ్రీలక్ష్మీ నారాయణ స్వామి ఆలయంలో దంపతులు వైకుంఠ దీపాలు, శ్రీ శీలేశ్వర-సిద్ధేశ్వర దేవాలయంలో సహస్ర దీపాలు వెలిగించారు.

సామూహిక వ్రతాలు

రామగిరి, నవంబర్ 14 : సెంటినరీ కాలనీలోని శ్రీ కోదండ రామాలయం, శ్రీ షిర్డీ సాయిబాబా ఆలయంలో ప్రధాన అర్చకుడు వేణు మనోహరాచార్యులు, శ్యామ్ సుందరాచార్యులు ఆధ్వర్యంలో శుక్రవారం సామూహిక సత్యనారాయణ వ్రతాలు చేసినట్లు తెలిపారు. అనంతరం ఉసిరి వనంలో సామూహిక వనభోజనాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఇక్కడ ఆలయ కమిటీ చైర్మన్ వనం రామచంద్ర రావు, వర్కింగ్ చైర్మన్ గంట వెంకట్ రమణారెడ్డి, కార్యదర్శి ముప్పిడి రవీందర్, ఉపాధ్యక్షులు కాటం సత్యం, తిప్పర్తి రవీందర్ రెడ్డి, కోరుకొప్పుల తులసీరాం తెలిపారు

చికిత్స పొందుతూ ఒకరి మృతి

కమాన్‌పూర్, నవంబర్ 14 : పెంచికల్‌పేటకు చెందిన గీత కార్మికుడు ఏగోళపు నర్సయ్య గౌడ్ మృత్యువుతో పోరాడి చివరకు తుదిశ్వాస విడిచాడు. గ్రామస్తులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. నర్సయ్య గౌడ్ నెల గత నెల 21న కల్లు గీస్తుండగా, ప్రమాదవశాత్తు ఈత చెట్టుపై పడి తీవ్ర గాయాలపాలయ్యాడు. గమనించిన కుటుంబసభ్యులు, స్థానికులు అతన్ని కరీంనగర్‌లోని ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు.అక్కడ చికిత్స పొందుతుండగా పరిస్థితి విషమించి గురువారం మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. పెంచికల్ పేట గౌడ సంఘం అధ్యక్షుడు బైరి అంజయ్య, గౌడ సంఘం నాయకులు బాధిత కుటుంబసభ్యులను పరామర్శించి సంతాపం ప్రకటించారు.

పెద్దపల్లిలో ఎక్స్‌ప్రెస్ రైళ్లు నిలిపేలా కృషి

పెద్దపల్లి టౌన్, నవంబర్14: పెద్దపల్లి రైల్వే స్టేషన్‌లో ఎక్స్‌ప్రెస్ రైళ్లు నిలిపేందుకు తన వంతుగా కృషి చేస్తానని ఎన్డీ తివారి అన్నారు. దక్షణ మధ్య రైల్వే కమిటీ సభ్యుడిగా మరోసారి నియమిలయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. పెద్దపల్లి రైల్వే స్టేషన్ సుందరీకణకు కృషి చేస్తానని, ఇక్కడి సమస్యలు రైల్వే ఉన్నతాధికారుల దృష్టికివ తీసుకెళ్లి పరిష్కరిస్తానని పేర్కొన్నారు. ఈ సందర్భంగా దక్షిణ మధ్య రైల్వే జీఎంకు కృతజ్ఞతలు తెలిపారు.

వన్‌టౌన్ సీఐపై చర్యలు తీసుకోవాలి

గోదావరిఖని, నవంబర్ 14: గోదావరిఖని వన్‌టౌన్ సీఐ ఇంద్రసేనారెడ్డిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ 41వ డివిజన్ కార్పొరేటర్ గాదం విజయ, మరో ఐదుగురు మహిళా కార్పొరేటర్లు గోదావరిఖని ఏసీపీ ఎం రమేశ్‌కు గురువారం ఫిర్యాదు చేశారు. ఈ నెల 6న బీఆర్ఎస్ ఆధ్వర్యంలో రామగుండం నగరపాలక సంస్థ వద్ద జరిగిన నిరసన కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. మున్సిపల్ అసిస్టెంట్ కమిషనర్ ఫిర్యాదు మేరకు గోదావరిఖని వన్‌టౌన్ పోలీసేస్టేషన్‌లో బీఆర్ఎస్ నాయకులతో పాటు సంఘీభావం తెలిపిన కార్పొరేటర్లపైనా కేసు నమోదు చేశారని, వన్‌టౌన్ సీఐ అమర్యాదగా ప్రవర్తించాడని ఫిర్యాదులో పేర్కొన్నారు.

పరామర్శ

రామగిరి, నవంబర్ 14: అనారోగ్యంతో బాధపడుతున్న నాగెపల్లికి చెందిన బీఆర్ఎస్‌వై వ నాయకుడు అనిల్ గౌడ్‌ను మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ గురువారం పరామర్శించారు. వెన్ను నొప్పితో బాధపడుతూ చికిత్స చేయించుకొని ఇంటికి వచ్చిన అనిల్ ను పుట్ట మధు గురువారం పరామర్శించారు. అతడి ఆరోగ్య పరిస్థితి గురించి అడిగి తెలుసుకున్నారు.

మార్కెట్‌కు మూడు రోజులు సెలవులు

పెద్దపల్లి, నవంబర్14: పెద్దపల్లి వ్యవసాయ మార్కెట్‌కు మూడు రోజులు సెలవులని ఉన్నత శ్రేణి కార్యదర్శి దేవరాజ్ పృథ్వీరాజు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. 15న కార్తీక ప